# కర్నూలు | నంద్యాల వార్త

31 మే, 2024 శుక్రవారం పేజీలు 4


## కర్నూలు ప్రజలకు హెల్త్‌కేర్ యాక్సిస్‌ను సులభతరం చేయడమే లక్ష్యం : జిల్లా కలెక్టరు



**కర్నూలు హస్పిటల్, మే 30, ప్రభాతవార్త:** యూజర్ ఫ్రెండ్లి, ఇంటర్‌ఫేస్ సవివరమైన సర్వీసు సమాచారం మెడికల్ రికార్డ్స్ యాక్సిస్ రియల్ టైం ఎమర్జెన్సీ అలర్ట్‌లు మరియు 360 డిగ్రీ వర్చువల్ టూర్ వంటి ఫీచర్లతో కర్నూలు ప్రజలకు హెల్త్ కేర్ యాక్సిస్‌ను సులభతరం చేయడం ఈప్లాట్ ఫారం లక్ష్యమని కర్నూలు జిల్లా కలెక్టరు డా.జి సృజన అన్నారు. గురువారం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో కలెక్టరు చేతుల మీదుగా అమ్సన్ ఇంటర్నేషనల్ టెక్ సోల్యూషన్స్ వారు ప్రభుత్వ జనరల్ అసుపత్రి కర్నూలు కోసం కొత్తగా అభివృద్ధి చేసిన వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జిజిహెచ్‌కెఎన్ఎల్.ఇన్‌ను ప్రారంభించడం జరిగింది. ఆసుపత్రి నేపథ్యం కీలక వ్యక్తులు, విభాగాలు ప్రభుత్వ ఉత్తర్వులు మరియు రీయింబర్స్‌మెంట్ జీవన్‌ధన్ ఇతర సమాచారాలపై విభాగాలను కూడ కలిగి ఉంటుంది. తాజా సాంకేతికతలు మరియు ఉన్నతస్థాయి భద్రత ప్రోటోకాల్‌తో అభివృద్ధి చేయబడిన వెబ్‌సైట్ బలమైన పనితీరు డేటా రక్షణను నిర్ధారిస్తుందని తెలిపారు. అమ్‌సన్ ఇంటర్నేషనల్ టెక్ సోల్యూషన్స్ కంపెనీవారు మాట్లాడుతూ తిరుపతి ఎస్వీసి కళాశాల అండ్ ఆసుపత్రి కర్నూలు మెడికల్ కళాశాల వెబ్‌సైట్ తరువాత ఈ ప్రాజెక్టు వారు ఎంతో ప్రతిష్టగా భావించి రూపొందించామన్నారు. ఈ సదవకాశాన్ని వారికందించినందుకు సూపరింటెండెంట్‌కు వెబ్‌సైట్ లాంచ్ కొరకు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి వెబ్‌సైట్ లాంచ్ చేసినందుకు కలెక్టరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఒ డా.హేమనలిని, ఆర్ఎంఒ డా.వెంకటరమణ, పలువురు వైద్యులు డా.మంజుల బాయి, డా.రాధరాణి, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, అమ్సన్ కంపెనీ సిబ్బంది బషీర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేయండి

**- స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు**

**నంద్యాల, మే 30, ప్రభాతవార్త ప్రతినిధిః** జూన్ 4న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు డా.కె శ్రీనివాసులు అధికారులను అదేశించారు. గురువారం పాణ్యం మండలం నెరవాడ గ్రామ సమీపంలోని ఆర్జిఎం, శాంతిరాం ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలకు అనుసంధానంగా కౌంటింగ్ కేంద్రాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే నెల 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తిచేయాలని ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డిని అదేశించారు. తొలుత కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించి సిసి కెమెరాలతో కనెక్టు చేయబడిన కౌంటింగ్ కేంద్రాల వెబ్‌కాస్ట్‌ను పరిశీలిస్తు నిరంతరం నిఘా ఉండాలని సిబ్బందిని అదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని భద్రత సిబ్బందిని కలెక్టరు అదేశించారు. కౌంటింగ్‌కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు మినహా ఇతరులు ఏవరు కౌంటింగ్ సెంటర్ల వద్దకు అనుమతించబడకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు.



# నైరుతి.. రైతులకు బహుమతి..!

- కేరళను తాకిన రుతుపవనాలు..
- మరో రెండ్రోజుల్లో రాష్ట్రానికి రాక..
- ఏరువాక పున్నమి నాటికి రాష్ట్రమంతంట వర్షాలే...
- ఈ సారి కూడా సమృద్ధిగా రిజర్వాయర్లు కళకళలాడవచ్చు..
- సేద్యానికి సిద్ధమైన రైతాంగం..



**కోసిగి, మే 30, ప్రభాతవార్త :** నైరుతి రైతులకు ఇస్తున్న బహుమతిగా రుతుపవనాలను ప్రశంసిస్తున్నారు.. రైతుల పాలిట పాలపొంగులాంటి రుతుపవనాల ఆనందబాష్పాలు వస్తున్నాయి.. దీంతో కాడెద్దులకు ప్రత్యేక పూజలను నిర్వహించేందుకు నాగళ్లను సిద్ధం చేసుకుని సరి చేసుకుంటున్నారు.. నైరుతి రుతుపవనాలు తమ జీవితాలకు సోపానాలంటూ రైతులు సంతోషాలను వ్యక్తం చేస్తున్నారు..కేరళను నైరుతి రుతు పవనాలు తాకాయి. సేద్యానికి సిద్ధమవుతున్న రైతులకు ఆనందం కలిగించే శుభవార్త ఇది.. సాధారణంగా నైరుతి రుతుపవనాలు తొలుత కేరళ తీరాన్ని తాకి క్రమేపి ఆంధ్రరాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి.. గతంలో కేరళను రుతుపవనాలు తాకిన పది, పదిహేరురోజుల్లో రాష్ట్రానికి, జిల్లాకు ఈ రుతుపవనాలు వచ్చేవి.. కానీ ఈ సారి మాత్రంకేరళను తాకిన రెండు లేక మూడు రోజుల్లోనే ఈ రుతు పవనాలు తాకతుండడంతో రాయలసీమలో వర్షాలు పడే అవకాశం ఉంది.. నారుమడులు పోసుకుని సేద్యానికి సిద్ధమవుతున్న రైతులకు వర్షాలు రాకడ ఆనందాన్ని కలిగించేదే.గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వర్షాలు పలకరిస్తుండడంతో జిల్లా అంతటా ఏదో ఒక పంటను రైతులు సాగు చేస్తునే ఉన్నారు.. వర్షాభావ పరిస్థితులు ఏర్పడ 2018 నుంచి 2020 వరకు జిల్లాలో ఒక సీజన్‌లోమూడు లక్షల ఎకరాలు, రెండో సీజన్‌లో రెండు లక్షల ఎకరాలు మొత్తం అయిదు లక్షల ఎకరాల సాగు మాత్రమే జరిగినట్లు వ్యవసాయా శాఖ అధికారులు తెలుపుతున్నారు..కాగా గత మూడు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా వర్షాలు రావడం, జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లు పూర్తి సామర్థ్యాన్ని సంతరించుకుంటుండడంతో..

• వివరాలు 2లో

"వారం ముందుగానే రుతు పవనాలు పురోగమిస్తుండడంతో ఈ సీజన్‌లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణం శాఖ ప్రకటించింది..ముఖ్యంగా రుతు పవనాల పురోగమనం, రెమల్ తుఫాన్ కారణంగా రోహిణి కార్తె దాని ప్రభావం పెద్దగా ర్రాష్టంపై పడలేదు..దీంతో గతం నుంచి ర్రాష్టమంతటా క్రమం తప్పకుండా వర్షాలు కురుస్తున్నాయని ర్రాష్ట ప్రజలు ఆనంద భరితులవుతున్నారు.. జిల్లాలో కూడా గత మూడు సంవత్సరాలుగా సాధారణ వర్షపాతానికి మించి వర్షాలు నమోదు అవుతున్నట్లు వ్యవసాయశాఖ తెలుపుతున్నారు..దీంతో జిల్లా ప్రధాన రిజర్వాయర్లు కూడా నీటిని నిల్వ చేసుకోవడమే కాకుండా లక్షల క్యూసెక్కుల నీరు కూడా సముద్రంలో వృధాగా కలిసిపోయాయి.. ఈ సంవత్సరం కూడా నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే కేరళను తాకడంతో ర్రాష్టంలో అలాగే జిల్లాలో రెండు లేక మూడు రోజుల్లో రుతు పవనాలు రాయలసీమను తాకతుండడంతో వర్షాలు కురువనున్నాయి"..

## 4న 8,9గంటలకు పూర్తి పలితాలు..!



**నంద్యాల, మే 30,ప్రభాతవార్తప్రతినిధి**

ఎపిలో 4వ తేదిన జరుగనున్న ఎన్నికల కౌంటింగు పలితాలు రాత్రి 8,నుండి 9గంటలలోపు వెల్లడి అవుతాయని ఎన్నికల కమీషనర్ ముఖేష్‌కుమారు వెల్లడించారు. కౌంటింగు ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా కౌంటింగు మొత్తం పూర్తి అయ్యే సరికి రాత్రి సుమారు 8నుండి 9గంటలు పట్టవచ్చున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 111నియోజకవర్గాల్లో 20రౌండ్లఓ లెక్కింపు పూర్తి అవుతుందని చెప్పారు. మిగతా 61 నియోజకవర్గాల్లో 21నుండి 24 రౌండ్లు పట్టవచ్చున్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు అదనపు టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు.

## చంద్రబాబును కలిసిన.. మాండ్ర శివానందరెడ్డి



**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:** విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాదుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును జుబ్లీహిల్స్ లోని ఆయన స్వగృహంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఓటింగ్ సరళిపై చర్చించినట్లుగా తెలిసింది. ఈఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు సొంతింటి కల.. అందని ద్రాక్ష..!

**: భారంగా నిర్మాణ సామాగ్రి ధరలు**



**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్తః** సామాన్య ప్రజానికానికి సొంతింటి కల అందని ద్రాక్షగా మారింది. నేటి అధునిక యుగంలో రెండు గదులు, ఒక హాలు నిర్మించుకోవాలన్న సుమారు రూ.30 లక్షలు ఖర్చుఅవుతందని సామాన్యులు ఇళ్లు కట్టుకోవాలంటే హాడలిపోయే పరిస్థితి నేడు నెలకొంది. నలుగురు కుటుంబ సభ్యులున్న కుటుంబానికి రెండు పడక గదులు, ఒక హాలు, వంట గది ఉన్న ఇంటి నిర్మాణం చేయాలంటే సామాన్యులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సాయానికి అయ్యే ఖర్చు పొంతన లేకుండా ఉంది. ప్రస్తుతం వేసవి కాలంలో కొంత ఇంటి నిర్మాణాలు పెద్దగా సాగడంలేదని తాపీ పనివారు పనులు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టన్ను ఐరన్ ధర సుమారు రూ.79 వేలు పలుకుతుంది. ఇసుక 5 యూనిట్ల లారీ ధర సుమారు రూ.22 వేలుగా ఉంది. ఇటుకల రేట్లు భారీగా పెరిగాయి. సిమెంటు బస్తా ధర ఒకటికి రూ.300 పైనే ఉంది. తాపీ పనివారికి నిర్మాణానికి ఒక యూనిట్‌కు రూ.2800లు వసూలు చేస్తున్నారు. ఇవి కాక కిటీకిలు, విద్యుత్ సామానులు, ఇతర ఖర్చులు కలిసి మోపెడు అవుతున్నాయి. దీంతో ఇళ్లు కట్టాలంటే వెనుకాడే పరిస్థితి ఉంది. ప్రభుత్వ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు కేవలం రూ.2 లక్షలు మాత్రమే మంజూరు చేస్తుంది. ఈసొమ్ము విడుదల కావాలంటే ప్రభుత్వం అనేక సవాలక్ష అంక్షలు పెడుతుంది. దీంతో ఇంటి నిర్మాణానికి దిగితే అప్పుల పాలు కావాల్సి వస్తోందని లబ్దిదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు హౌసింగ్ లోన్లు ఇస్తు ప్రాసెసింగ్ ఫీజు పేరుతో వేల రూపాయలు ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఉంది. పేదోడి సొంతింటి కల నేరవేర్చేందుకు ప్రభుత్వ సహాయం పెంచాల్సి ఉందని లేనిపక్షంలో సామాన్యుల బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉండిపోనున్నాయి. ప్రభుత్వం స్పందించి నిర్మాణానికి కావాల్సిన ముడి సామాగ్రి ధరలు పెరిగిన కారణంగా ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసాయాన్ని పెంచాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## జిల్లాలో కౌంటింగ్ తర్వాత ర్యాలీలకు, విజయోత్సవాలకు అనుమతి లేదు

**- రాయలసీమ యూనివర్శిటి ప్రాంగణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది : జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**



**కర్నూలు, మే 30, ప్రభాతవార్త :** రాయలసీమ యూనివర్శిటిలో జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమయిన అర గంటకు ఈవిఎం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టరు/ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కౌంటింగ్ ఏర్పాట్లపై మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టరు ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు సంబంధించిన 8 అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్స్ రాయలసీమ యూనివర్శిటిలోని ఇంజనీరింగ్ లైబ్రరీ, లైఫ్ సైన్స్ బ్లాక్‌ల్లో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టరు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ బ్లాక్‌లో ఎమ్మిగనూరు, పాణ్యం, కోడుమూరు, ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, లైఫ్ సైన్స్ బ్లాక్‌లో కర్నూలు, ఆధోని, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాల్స్ లైబ్రరీ బ్లాక్‌లో మంత్రాలయం, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాల్స్ ఉంటాయన్నారు. కర్నూలు పార్లమెంటుకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు లైఫ్ సైన్స్ బ్లాక్‌లో జరుగుతుందన్నారు. పాణ్యం, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్కువ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్లు ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతితో ప్రత్యేక గదుల్లోపోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టరు పేర్కొన్నారు. రాయలసీమ యూనివర్శిటిలో అసెంబ్లీ పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్‌కు సబంధించి మొత్తం 3 బ్లాక్‌ల్లో 19 హాళ్ళలో కౌంటింగ్ జరుగుతుందని అందుకు సంబంధించిన అదనపు టెబుల్స్ అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల కొరకు గత వారంలోనే ఎన్నికల కమిషన్ నుండి అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి రౌండ్‌కు కనీసం 20 నుండి 30 నిమిషాల వరకు సమయం తీసుకోవడం జరుగుతుందని ఆ విధంగాద సమయానుసారం పాటిస్తే మధ్యాహ్నం 3.30 గంటల సమయానికి కర్నూలు పార్లమెంటు పరిధిలో ఉండే ఈవిఎం కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందని పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలో రౌండ్‌లు ఎక్కువగా ఉన్నందున సాయంత్రం 5.30 గంటలకు కావచ్చున్నారు. సుప్రీం కోర్టు అదేశాల మేరకు ఖచ్చితంగా యాధృచ్ఛికంగా ఎంపిక చేయబడిన ఐదు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివి ప్యాట్ స్లిప్‌లను కౌంట్ చేయాల్సి ఉంటుందని అదేవిధంగా స్ట్రాంగ్ రూం నుండి కంట్రోల్ యూనిట్ తీసుకువచ్చి రిజల్ట్ బటన్ ప్రెస్ చేసిన తరువాత ఏదైనా కారణం చేత డిస్‌ప్లే పనిచేయనప్పుడు లేదా మాక్‌పోల్ క్లియర్ చేయనప్పుడు లేదా స్ట్రాంగ్ రూం నుండి ప్రిసైండింగ్ అఫీసరు చేత రాయబడిన 17 సిలో ఉన్న మొత్తం ఓట్ల సంఖ్యకు మిషన్‌లో ఉన్న మొత్తం ఓట్ల సంఖ్యకు వ్యత్యాసం ఉన్నటువంటి మూడు సందర్భాలలో మిషన్‌లను పక్కకు పెట్టాల్సి వస్తోందని అటువంటితరుణంలో ఏ పోలింగ్ కేంద్రంలో సమస్య ఉంటే సంబంధిత పోలింగ్ కేంద్రం యొక్క వివిప్యాట్ స్లిప్‌లను లెక్కించాల్సి ఉంటుందని, అటువంటి సందర్భాల్లో ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం వివిప్యాట్ స్లిప్ కౌంటింగ్ ఫైనల్‌గా తీసుకోవాల్సి వస్తుందని కలెక్టరు పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు రాయలసీమ యూనివర్శిటిలోని ఇండోర్ స్టేడియంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్‌లో కౌంటింగ్ సిబ్బందితో పాటు అభ్యర్థి లేదా చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ఉండోచ్చని మిగిలిన ఏజెంట్లు బ్యారికేడింగ్‌కు అటువైపు కూర్చోవచ్చున్నారు. లెక్కింపు ప్రక్రియకు అంతరాయం కలిగించకుండా ఉండాలని ఏవరైనా భంగం కలిగించినా అంతరాయం చేసినా నిర్మోహమాటంగా బయటకు వెళ్లమని చెప్పడం జరుగుతుందని కలెక్టరు పేర్కొన్నారు. ఈసమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టరు చల్లా కళ్యాణి, సమాచార పౌరసంబంధాల అధికారి జయమ్మ, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉరుసు మహోత్సవం

**చాగలమర్రి ,మే 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని వాసవి డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న మహబూబ్ సుహానీ, బందేషావలి, షబుషావలి ఉరుసు మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఎస్.మహబూబ్‌బాషా(అబ్బన్) మాట్లాడుతూ 30వ తేది గంధం, 31వ తేది ఉరుసు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పీర్లచావిడి వద్ద నుంచి గంధం తీసుకురావడం జరుగుతుందని ఈ గంధం కార్యక్రమానికి కమలాపురం దర్గా స్వాముల వారు హాజరవు తున్నట్లు తెలిపారు. 31వ తేది రాత్రి కవ్వాలి నిర్వహించబడుతుందని ఉరుసుకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కావునా ప్రతిఒక్కరు ఉరుసు మహోత్సవంలో పాల్గొని స్వాములవారిని దర్శించుకోవాలని కోరారు.



# అటవీ అభివృద్ధి పనుల.. నిధులు గోల్‌మాల్..!?

: ఆ రేంజ్‌లో సబ్ డిఎఫ్ఓ ఎందుకు సంతకం చేసేందుకు తిరష్కరిస్తున్నారు

: ప్రాజెక్టు టైగర్ డివిజన్‌లో ఆర్థిక సంవత్సరంలో కోట్ల నిధులు ఏమైయాయ్..?

: పనులు తనిఖీ చేసేందుకు ఉన్నతాధికారులు ఎన్నో అనుమానాలు వ్యక్తం..!

: ఓ పెద్ద ప్రాజెక్టు కాంట్రాక్టర్‌తో చేతులు కలిపి వేల రూపాయాలు..?

: అధికారి వాహనానికి పది రోజులకు ఒకసారి ఫుల్ ట్యాంకు డీజల్ ఒప్పందం

: 2023 -24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన అటవీ అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం ఎందుకు

: చేసిన పనులకు లెక్కలు తప్పని సరిగ్గా చూపించాలంటున్న ఉన్నతాధికారులు

: లక్షల రూపాయాలు విలువ చేసే ఇంజన్‌బోటు ఎక్కడా..!?




**ఆత్మకూరు మేె30,ప్రభాతవార్త:** వన్యప్రానుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీశాఖకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో కోట్లాది రూపాయాలను నిధులను కేటాయించి ప్రతి పనికి రికార్డు ఆధారంగా నిధులను మంజూరు చేస్తూ లక్ష దాటితే టెండర్ రూపంలో అడవి అభివృద్ధి పనులను కొనసాగించేందుకు అటవీశాఖ డివిజన్ అధికారులు ముందుకు వెళ్తాంటారు. శ్రీశైలం నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారణ్యం పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో కొందరు క్షేత్ర స్థాయి అధికారులు నిధులు గోల్‌మాల్ చేశారంటూ విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. అటవీశాఖలో సబ్ డిఎఫ్ఓ స్థాయి అధికారి ఆ రేంజ్‌లో జరిగిన అభివృద్ధి పనులపై సంతకం చేసేందుకు ఎందుకు తిరష్కరించాడు అనే విమర్శలు కూడా అంతే వినిపిస్తున్నాయి. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో కోట్ల రూపాయాలు అకౌంట్స్ వాటికి సంబందించిన పనులు తనిఖీ చేసేందుకు తిరష్కరించేందుకు వెనుక ఎన్నో కారణాలు అనుమానలు వెలుగులోకి వచ్చాయి. ఒకవైపు స్క్వాడ్ డిఎఫ్ఓ ఆత్మకూరు విధులో హాజరైన్నప్పటి నుంచి మొదటి నుంచి పనులు తనిఖీ కోరిన ఆ రేంజర్ ఎందుకు తనిఖీలకు సహకరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఆత్మకూరు డిఎఫ్ఓకు ఫిర్యాదు చేసిన్నట్లు కూడా సమాచారం. సబ్ డిఎఫ్ఓ జరిగిన పనులపై అకౌంట్స్ ఇవ్వమని మెమో జారీచేసిన ఆ రేంజర్ స్పందించలేదు. అందుకు ఆకౌంట్స్‌లో సంతకం చేయడానికి తిరష్కరించిన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే తెలివైన రేంజ్ అధికారి గతంలో ఇక్కడా విధులు నిర్వహించి బదిలీపై వెల్లిన డిఎఫ్ఓతో తనిఖీ చేయించిన్నట్లు రికార్డు చూపించడం విశేషం. నేను ఎవరికి భయపడను నేను చెప్పిందే నా రేంజ్‌లో పని జరగాలంటూ ముందుకు వెళ్తూ లక్షల నిధులను గోల్‌మాల్ చేసిన అధికారిపై అటవీశాఖ ఉన్నతాధికారులు చోరవ తీసుకుంటారా లేకుంటే ఈ నిధులు గాలిలో దీపంలాగా అలాగే వదిలి వేస్తారా అని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో అకౌంట్స్ లెక్కలపై ఉన్నతాధికారులు మౌనం పాటించడంలో అంతరాయం ఏమిటో ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక రహస్యం ఏమిటో ఎవరికి అంతు చిక్కని మిస్టర్‌గా మారిందని చెప్పవచ్చు. ఆర్థిక సంవత్సరం మార్చి 2024 అయిపోయిన రెండు నెలలు కావస్తున్నప్పటికి ఆలస్యంకు కారాణాలు చూపిస్తూ ఆకాశం శూన్యం అనే చందంగా మారింది. ఓ అధికారి చిన్న తప్పు చేస్తే శిక్షిస్తారు. అదే పెద్ద స్థాయి అధికారి ఎన్ని తప్పులు ఎన్ని విరుద్ధపు పనులు చేసిన ఎందుకు శిక్షించరనే విషయాలు ఆశాఖలో పలువురు అధికారులు గుసగుసలు ఆడుతున్నారు. వన్యప్రానుల పేర్లు చెప్పి లక్షల నిధులను గోల్‌మాల్ చేసిన రాష్ట్ర అటవీశాఖ విజులెన్సు అధికారులు, ఆత్మకూరు వన్యప్రాని అటవీశాఖ డిఎఫ్ఓతో పాటు నాగార్జున సాగర్, శ్రీశైలం ఎఫ్‌డిపిటి అధికారి ప్రత్యేక చొరవ తీసుకోని గోల్‌మాల్ అయిన నిధులపై దృష్టి సారించి తప్పు చేసిన అధికారులపై సస్పెండ్ వేటువేయాలని పలువురు పర్యావరణ ప్రేమికులు అటవీశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

ఆ రేంజ్‌లో సుమారు లక్షల రూపాయాలు ఇంజన్‌బోటు ఏమైంది..? ఆ రేంజ్‌లో నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ తిరుమల తిరుపతి తరహాలో దేశంలోనే ఒక స్థానంలో నిలచిన దేవాలయానికి తరచుగా పర్యటకులు, భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వస్తునే ఉంటారు. నల్లమల అడవులు రెండు కొండల మధ్య ప్రవహించే కృష్ణమ్మ నదిపై జరిగే అక్రమాలను అవినీతిని అరికట్టేందుకు అటవీశాకకు ప్రత్యేకంగా లక్షల రూపాయాలు విలువ చేసే ఇంజన్ బోటు కనుమరుగైందని చెప్పవచ్చు. బుకింగ్ చేశారు బోటు ఇంత వరకు ఎక్కడా కనపడడం లేదు. డబ్బులు ఎవరికి చెల్లించారు. బోటు ఎక్కడా ఉంది బోటు ప్రయాణంలో ఉన్నతాధికారుల తనిఖీలో కనపడక పోయో సరికి అవినీతి బయట పడిందనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ అధికారులు గత వారం రోజుల క్రితం ఓ ప్రవేట్ బోటులో ప్రయాణించే సమయంలో అటవీశాఖ తరపున కొనుగోలు చేసిన బోటు ఏమైందని ఎవరు ప్రశ్నించకపోవడ వెనుకల గల కారణం ఏమిటి డబ్బు ఉందా లేక చేతులు మారాయా ఆ మౌనం వెనుక రహస్యం ఏమిటి 2023 -24 ఆర్థిక సంవత్సరంలో ఇంజన్ బోటు బుకింగ్ చేసి ఎన్ని రోజులు అయిందని వెలుగులోకి రావాల్సి ఉంది. నిధులను గోల్‌మాల్ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులకు ఉన్నప్పటికి అలాంటి చర్యలు ఏమి తీసుకోకపోవడంతో ఈ అవినీతి కుంభకోణంలో అధికారులకు వాట ఉంటుందనే విమర్శలు కూడా అటవీశాఖలో అధికంగా వినిపిస్తున్నాయి.

ఈ విషయంపై ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటి డైరెక్టర్ సాయిబాబను ప్రభావార్త వివరణ కోరగా.. అటవీశాఖలో నిధులు గోల్‌మాల్ అయిన విషయం నా దృష్టికి రాలేదు ఒకవేళ మాకు ఎవరైన పిర్యాదు చేస్తే ఆ అధికారిపై చర్యలు తీసుకుంటామని ప్రభాతవార్తతో వివరించారు.

# బిసిజీ వ్యాక్సిన్‌తో పెద్దవారు సురక్షితం

**- సిహెచ్ఓ రాంమోహన్‌రెడ్డి**

**ఆళ్లగడ్డ, మే 30, ప్రభాతవార్త:** శిరివెళ్ళ మండలం పరిధిలోని కామినేనిపల్లి గ్రామంలో టిబి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం సిహెచ్ఓ రాంమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మే 16న అడల్ట్ బి సి జి డ్రైవ్ ప్రారంభించిందని రాష్ట్ర మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల ప్రకారం ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని క్షయ వ్యాధి వ్యతిరేక వ్యాక్సినేషన్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. టిబి కేసుల సంఖ్యను తగ్గించడం తద్వారా 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో టిబి కేసులను నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఏపీలో 12 జిల్లాల్లో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టుగా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అమలు జరుగుతుందని తెలిపారు. మధుమేహ వ్యాధిగ్రస్థులు, పొగ తాగేవారు, 60 సంవత్సరాలు పైబడిన వారు టిబి వ్యక్తులతో పరిచయం ఉన్నవారు ఐదు సంవత్సరాల క్రితం టిబి మందులతో క్షయవ్యాధిని తగ్గించుకున్న వారు బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉన్నవారికి వ్యాక్సినేషన్ ఇస్తామని తెలిపారు. ఈప్రక్రియ మూడు నెలల వరకు కొనసాగుతుందని ప్రతి బేస్తవారం 6 సచివాలయాల పరిధిలో 6



స్టేషన్‌లలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం వైద్యాధికారి దివ్య మాట్లాడుతూ బీసీజీ పెద్దలకు సురక్షితమైందని క్షయ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని బీసీజీ వ్యాక్సినేషన్ వేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైరుతి.. రైతులకు బహుమతి..!



**(మొదటి పేజీ తరువాయి ) :**

జిల్లా రైతాంగానికిరెండు పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందుతుంది..

**మెట్ట ప్రాంత మండలాలకు మరెంతో మేలు:**

జిల్లాలో మెట్ట ప్రాంతంలో వర్షం వచ్చినా, రాకపోయినా బోర్లమీద ఆధారపడి సేద్యం చేసుకునే అవకాశం ఉంది.. ఎంత వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికి ఒక పంటకు నీరందే అవకాశం ఉండడంతో ఆదోని డివిజన్‌లో కూడా ఒక పంట సాగు అయ్యే అవకాశం ఖచ్చితంగా ఉంటుంది.. అయితే జిల్లాలో పడమర ప్రాంతాల్లో ఉన్న మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, ఆదోని, ఆస్పరి, ఆలూరు మండలాలు మెట్ట ప్రాంతంగా పరిగణించబడుతున్నాయి..ఆయా ప్రాంతాల్లో వర్షాలు రాకతో రైతులు వాణిజ్య పంటలను సాగు చేసుకునే వీలుంటుంది.. మూడు సంవత్సరాలక్రితం పలు ప్రాంతాల్లో ఉన్న రైతులు వర్షాలు రాకపోవడంతో వలసలు వెళ్లేవారు.. అయితే మూడు సంవత్సరాలనుండి క్రమం తప్పకుండ వర్షాలు కురుస్తుండడంతో వలస వెళ్ళిన రైతులు, కౌలు రైతులు, ఇతరులు తిరిగి స్వగ్రామాలకు చేరుకుని పంటలను సాగు చేస్తున్నారు.. ఆయా ప్రాంతాల్లో పత్తి, మిరప పంటలు ఇప్పుడిప్పుడే పుంజుకుంటూ మంచి రేటుతో రైతులకు లాభాలు అందజేస్తున్నాయి.. ఈ సంవత్సరం కూడా వర్షాల రాకతో వారి ఇళ్లు సిరుల లోగిళ్లుగా మారనున్నాయి..ఏది ఏమైనప్పటికి రైతుకు మాత్రం నైరుతి బహుమతిగా మారిందని చెప్పవచ్చు..

# జూన్ 1న మండల సర్వసభ్య సమావేశం



**చాగలమర్రి ,మే 30, ప్రభాతవార్త:** జూన్ 1వ తేదిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి మండలస్థాయి అధికారులందరూ ప్రగతి నివేదికతో హాజరుకావాలన్నారు. ఈ సమావేశానికి మండల ఉపాధ్యక్షులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌మెంబర్ పాల్గొనాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**– ప్రమాదంపై అనుమానం వ్యక్తం చేస్తున్న భార్య..**



**కోసిగి, మే 30, ప్రభాతవార్త :** కోసిగి మండల పరిధిలోని దొడ్డి గ్రామానికి చెందిన అడివప్ప బుధవారం రాత్రి కోసిగి, దొడ్డిబెళగల్ గ్రామాల మధ్యరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు..అయితే తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కనిపించడంలేదని, తనభర్త మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు మృతుడు అడివప్ప భార్య ఈరమ్మ పోలీసులకు చేసిన ఫిర్యాదులో తెలిపింది.పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. కోసిగి పోలీసు స్టేషన్ పరిధిలోని దొడ్డి గ్రామ సమీపంలో ప్రధాన రహదారిలో బుధవారం రాత్రి అడివప్ప కోసిగి నుండి తన గ్రామానికి మోటర్ సైకిల్‌పై వెళ్తుండగా ప్రమాదవశత్తు కిందపడి మృతి చెందినట్లు తెలిపారు..అయితే మృతుడు అడివప్పకు భార్య ఈరమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారని,అడివప్ప రోజు కూలీ పని నిమిత్తం ఉదయమే కోసిగికి వచ్చి పని చూసుకుని రాత్రి వేళల్లో తిరిగి మోటర్ సైకిల్‌పై తన స్వగ్రామానికి తిరిగి వెళ్లేవాడని వివరించారు.. ఇందులో భాగంగా బుధవారం రాత్రి కూడా యధావిధిగా తన పని ముగించుకుని తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా బాట మారెమ్మ గుడి సమీపంలోని మాలమ్మ మలుపు వద్ద మోటర్‌బైక్ అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయమై, తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు..ఈ మేరకు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.. కాగా తన భర్త ఎప్పుడు తాగి రాడని, మోటర్ సైకిల్‌ను నడుపుకుంటు రోజుఇంటికి వచ్చేవాడని తెలుపుతూ తన భర్తకు రోడ్డు ప్రమాదం కాకుండా ఇంకా వేరే ఇతర కారణాల వలన మరణించాడోనని అనుమానం వ్యక్తం చేస్తోంది..

# పాఠశాలల్లో మధ్యాహ్న భోజన.. నిర్వాహకులకు శిక్షణ







**గడివేముల, మే30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఎంఈఓ కార్యాలయంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేసే వంట ఏజెన్సీ నిర్వాహకులకు గురువారంనాడు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ విమలా వసుంధరదేవి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఆశారాణి మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నపిల్లలకు వంట చేయడం దేవుడికి సేవ చేసినట్లుగా భావించాలన్నారు. అందువల్ల వారికి పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేస్తూ, రుచికరమైన భోజనాన్ని అందించాలని, ఒక్కొక్క రోజు ఒక్కక్క మెనూ ఉంటుందన్నారు. ఆ మెనూ ప్రకారం ఏ వంట ఎలా చేయాలి అనే విషయాన్ని ప్రొజెక్టర్ ద్వారా ఆశారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీహెచ్ఓ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వంట చేసేటప్పుడు, వడ్డించేటప్పుడు వంట నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని, మధ్యాహ్న భోజన పథకం యొక్క మెనూ మరియు వంటలో ఉపయోగించే కూరగాయల వల్ల విద్యార్థులకు చాలా రకాలైన న్యూట్రిషన్ అందుతాయని, దీనివల్ల విద్యార్థులు రక్తహీనతకు దూరంగా ఉంటారని తెలిపారు. వీరితో పాటు నర్సు భారతి, ఆరోగ్య కార్యకర్త ఆశాబి ఉన్నారు. ఎంఈఓ విమల వసుంధరదేవి మాట్లాడుతూ ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు రుచికరమైన మరియు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వంట వండేటప్పుడు మరియు వంట వండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మీరు అందించే భోజనం వల్ల విద్యార్థి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిక్షణ అనంతరం వంట పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

# ఆర్జేడి ఉత్తర్వులు బేఖాతరు

**- నాకు న్యాయం చేయండి**



**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్త :** కడప ఆర్జేడి వై రాఘవరెడ్డి జారీచేసిన ఉత్తర్వులను కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి బేఖాతరు చేస్తున్నాడని జిల్లా డిఈఓపై, కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ డిమాండ్ చేశారు. వివరాల మేరకు సతీష్‌కుమార్ హిందీ టీచర్‌గా పనిచేస్తు సస్పెన్షన్‌కు గురయ్యారు. తిరిగి కొక్కెరచేడు జిల్లా పరిషత్ పాఠశాలకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చి వేధించి తన హక్కులకు భంగం కలిగించారని ఆర్జేడికి ఫిర్యాదు చేశారు. ఆర్జేడి అదేశాలను బేఖాతరు చేస్తు పోస్టింగ్ ఇవ్వకుండా ఏకంగా ఉద్యోగం తొలగించారని తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారిపై కార్యాలయ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కడప అర్జేడికి వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# అనుమతులు ఉన్న విత్తనాలనే విక్రయించాలి

**–ఏఓ అక్బర్‌బాష**




**వెల్దుర్తి,మే30,ప్రభాతవార్త :** ప్రభుత్వ అనుమతులు ఉన్న విత్తనాలనే విక్రయించాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష సీడ్స్,ఫెస్టీసైడ్స్ దుకాణదారులను హెచ్చరించారు.పట్టణంలోని బాలాజీసీడ్స్,ఫెస్టీసైడ్స్,సాయిరాం సీడ్స్,మన గ్రోమోర్ విత్తనముల దుకాణులను ఏఓ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.రిజిష్టర్లు,బిల్‌బుక్స్,స్టాకుబోర్డులు తనిఖీ చేసి దుకాణదారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్బంగా దుకాణాలలోని ప్రత్తి,కంది,ఆముదం,కూరగాయల విత్తనాలను తనిఖీ చేసి 5 రకాల ప్రత్తి విత్తనాల నమునాలను సేకరించి నాణ్యత ప్రమాణాల నిమిత్తం విత్తన ప్రయోగశాలకు పంపారు.ఎంఆర్‌పి ధర కంటే అధికంగా రైతులకు అమ్మకాలు జరుపరాదన్నారు.అనుమతులు ఉన్నవి అమ్మితే లాట్‌నెంబర్,బిల్లును ఖచ్చితంగా వేసి రైతుకు ఇవ్వాలన్నారు.రోజువారి వివరాలను స్టాక్‌బోర్డులో పొందుపరచాలన్నారు.

# నిరుపేదలకు దుస్తులు పంపిణీ



**వెల్దుర్తి,మే30,ప్రభాతవార్త :** పట్టణంలోని నారాయణరెడ్డి నగర్‌లో గుధారం వేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు గురువారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు ఆధ్వర్యంలో దుస్తులు,బిస్కెట్లు పంపిణీ చేశారు.సూదేపల్లికి చెందిన వైద్యం రామానాయుడు మనుమడు పుణీత్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన హరిసింహానాయుడుతో కలిసి చేశారు.ఈ సందర్బంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి వారిని ఏదో విధంగా మనమంతాఆదుకోవాలని సూచించారు.పుట్టినరోజు వేడుకలకు వేలాది రుపాయలు ఖర్చు చేయడం కంటే ఇలాంటి వారికి కూడు,గుడ్డ అందించడంలో మేలు జరుగుతుందని,పుణ్యకార్యమన్నారు.అదేవిధంగా బ్రహ్మగుండంలో వానరులకు అరటిపండ్లు తినిపించారు.రాబోవు కాలంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తామన్నారు.

# భక్తులకు మజ్జిగను పంపిణీ చేసిన కూటమి అభ్యర్థి



**ఆదోనిలీగల్, మే30, ప్రభాతవార్త;**

ఆదోనిలో కొలువుదీరిన శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 92వ జాతర సందర్భంగా గురువారం మజ్జిగను భక్తులకు ఎన్‌డీయే ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు పాల్గొన్నారు. లక్ష్మమ్మవ్వ దీవెనలు ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నారు. అలాగే ఈ యేడాది వర్షాలు బాగా పడి రైతులు కూడా సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్‌కుమార్ రాఘవరెడ్డి, ఇందిరానగర్ వీరేష్, చిరంజీవి, మండిగిరి బాబురావు, నాగేంద్ర, భాస్కర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నిబద్దతో పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు




**కొత్తపల్లి,మే30,ప్రభాతవార్త :**

నిబద్దతో పనిచేస్తేనే ప్రజల్లో,సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కర్నూల్ సూపరెంటెండ్ంట్ ఇంజనీర్ కె.సుబ్రమణ్యం,ఎంపీడీఓ జవహర్ బాబు,జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వెన్నెల గార్డెన్స్ లో మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ రామచంద్రయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఏఈ గా రామచంద్రయ్య మండలంలో సుమారు 12 సంవత్సరాలు ప్రజలకు సేవలు అందింరన్నారు.ఎంతో నిబద్దత కలిగి విధులు నిర్వహించేవారన్నారు. ఉద్యోగులకు పదవి విరమణ సర్వసాధారణం అన్నారు.ప్రతి ఉద్యోగి ప్రజల పట్ల సేవాగుణంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు.విధుల సక్రమంగా నిర్వర్తించడంతో సమాజిక అభివృద్ధికి ఎంతో కృషి చేసేవాళ్ళు అవుతారన్నారు.అన ంతరం ఏఈ రామచంద్రయ్య దంపతులకు అధికారులు గజమాలతో, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా అయా శాఖ అధికారులు ఏఈ దంపతులను దుశ్శాలువలతో,పూలమాలలతో సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ ధనిబాబు, పంచాయతీరాజ్ శాఖ ఏఈ లు కర్నూల్ రామకృష్ణా రెడ్డి,మద్దన్నలు వివిధశాఖల అధికారులు,ఇంజనీర్‌లు,వైసీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు,ఎంపీటీసీలు అయా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి బీసీజీ టీకా



**బనగానపల్లెరూరల్ ,మే 30, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో గల స్థానిక ఊరు వాకిలి నందు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో బీసీజీ టీకా వేయడంతోపాటు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానందాచారి మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం బీసీజీ టీకాను వేయడం చాలా సంతోషకరమన్నారు. కావునా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్రహ్మానందాచారి కోరారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.సరళగంగ మాట్లాడుతూ ఈ బీసీజీ టీకా ముఖ్యంగా 60 సంవత్సరాలు ఉన్నవారికి, వృద్దులకు, షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదే విధంగా ఈ బీసీజీ టీకా వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ బ్రహ్మానందాచారి, హెల్త్ సూపర్‌వైజర్ సరళగంగ, నర్సు మాధురి, ఆశావర్కర్ ఆదిలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం

**చాగలమర్రి ,మే 30, ప్రభాతవార్త:**

మండలంలోని గొడిగనూరు గ్రామానికి చెందిన పగడాల సత్యనారాయణ, నాగిన్ అనే వ్యక్తుల వద్ద నుండి 60 క్వార్టర్ బాటిళ్లు, ఒక మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమణయ్య గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గొడిగనూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ, నాగిన్ అనే వ్యక్తులు మోటర్ సైకిల్ పై మద్యం క్వార్టర్ బాటిళ్లు తీసుకువెలుతుండగా స్థానిక రిక్వెస్ట్ స్టాప్ వద్ద అనుమానం వచ్చి తనిఖీ చేయడంతో 60 బాటిళ్లు పట్టుబడ్డాయన్నారు. బాటిళ్లతోపాటు మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు.

# విద్యార్థులు రోజు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకోవాలి



**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, మే 30,ప్రభాతవార్త :** విద్యార్థులు రోజు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. గురువారం గ్రంథాలయఅధికారిణి కె.మద్దమ్మ ఆద్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు.ఈసంద్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికిఅలవాటు చేసుకోవడంవల్ల చెడు అలవాట్లకు దూరంగా ఉంటారన్నారు. విద్యార్థులు డ్రాయింగ్ నేర్పించారు. అదేవిధంగా "విక్రయ – బేతాళ కథలలోని అమాయక కప్పలు అనే కథను విద్యార్థుకు చదివి గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ వినిపించారు. ఈ కార్యక్రమంలో 18మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలు

**– ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ, ఏఐఎస్ఏ**

**కర్నూలు విద్య, మే 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్లు చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణలు డిమాండ్ చేశారు. నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న నారాయణ స్కూల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎ నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణలు మాట్లాడుతూ నగరంలో జోహలాపురం నందు ప్రభుత్వ గుర్తింపు లేకుండా బిల్డింగ్ నిర్మాణం కాకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న నారాయణ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలన్నారు. విద్యా అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకపోయినా అక్రమంగా అడ్మిషన్ చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. నారాయణ పాఠశాలలో టెక్నో, ఈటెక్నో ఒలంపియాడ్ సిఏ కోర్సుల పేరుతో అక్రమంగా అడ్మిషన్లు చేస్తు వేలకు వేలు ఫీజులు వసూలు చేసుకుంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వ జీఓ నం.48 ప్రకారం పాఠశాలపై జరిమాన విధించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అక్రమంగా పాఠశాలలో పుస్తకాలు, దుస్తులను బహిరంగంగా సరుకుల్లా అమ్ముతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నారాయణ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి ఆశోక్, పిడిఎస్‌యూ నగర అధ్యక్షులు దామోదర్, నగర నాయకులు నవనీత్, వర్ధన్, ఏఐఎస్ఏ నగర కార్యదర్శి నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త :** పట్టణంలోని కేంద్ర గిడ్డంగుల సంస్థ వద్ద సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జెండా విష్కరణ చేశారు. గురువారం గోపాలక్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు బాస్కర్‌రెడ్డి మాట్లాడుతు ఎన్నో పోరాటాల ఫలితంగా ఈ జెండా సాధించడం జరిగిందని నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగన్న, హామీలు రాముడు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన ప్రతిరైతుకు నష్ట పరిహారం అందేలా చర్యలు చేపట్టాలి




**దేవనకొండ,మే 30,ప్రభాతవార్త :** గత ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన ప్రతి రైతుకు పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి రాజశేఖర్,ఏపి రైతుసంఘం మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నందు ఎంపిపి,వ్యవసాయాధికారికి రైతులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఏర్పడిన కరువు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి ప్రస్తుతం పంట నష్ట పరిహారం నిధులు సంబంధిత రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అలాగే చాలామంది రైతులకు సంబంధించి తప్పుల కారణంగా మరియు కొన్ని కారణాల రీత్య పంట నష్ట పరిహారం రైతులకు చేరలేదన్నారు. కావున నేడు జరగబోయే మండల సర్వసభ్య సమావేశంలో రైతుల సమస్యలపై చర్చించి ఎవరైతే పంట నష్ట పరిహారం అందని రైతులు ఉన్నారో వారందరి వివరాలు సేకరించి తప్పుల సవరణ చేసి ప్రభుత్వానికి నివేదించి త్వరితగతిన అర్హులైన ప్రతి రైతు ఖాతాలకు పంట నష్ట పరిహారం జమ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరాంజనేయులు,శ్రీనివాసులు,కోదండ,నరసన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు రక్షణ సిఐటియు




**దేవనకొండ,మే 30,ప్రభాతవార్త :** సంపద సృష్టిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులకు,కార్మికుల హక్కులకు వారి ప్రయోజనాలకు అండగా సిఐటియు నిలుస్తుందని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని దేవనకొండలోని సిఐటియు కార్యాలయం దగ్గర,తెర్నేకల్ గ్రామంలో బి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ 1970 మే 30న భారతదేశ కార్మికోద్యమంలో కీలకమైన మలుపు జరిగిందని కలకత్తా నగరంలో అదేరోజున కామ్రేడ్ జ్యోతిబసు,నండూరి ప్రసాదరావు వంటి మహా ఉద్దండుల ఆద్వర్యంలో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. అనతికాలంలోనే దేశవ్యాప్తంగా విస్తరించి కార్మిక ఉద్యమంలో,కార్మికుల హక్కుల పరిరక్షణలో,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడి ఉద్యమించిందని రాబోయేరోజుల్లో కార్మిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా సిఐటియు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ,తెర్నేకల్ సిఐటియు నాయకులు నాగరాజు, రవీంద్రబాబు, ఏలియా, సుధాకర్,రంగన్న,బండ్లయ్య,మహేష్,రాముడు,ప్రజా సంఘాల నాయకులు మహబూబ్ భాషా,గాజుల శ్రీనివాసులు,లక్ష్మిరెడ్డి,కెపి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## 30 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలి




**– ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్త:** మినిమం టైమ్ స్కేల్ పద్ధతిలో 1998, 2008 డిఎస్సీ ఉపాధ్యాయులను ఉద్యోగంలో చేర్చుకున్న ఈ ప్రభుత్వానికి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వారికి న్యాయం చేసి ఆదుకోవాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఈవి గోపాలకృష్ణ, శివ శంకర్, రాష్ట్ర సాంకేతిక కమిటీ సభ్యుడు నాగేంద్రకుమార్‌లు డిమాండ్ చేశారు. ఎస్టీయు భవన్‌లో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మౌలాలి అధ్యక్షతన ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు జగనన్న విద్యాకిట్‌లు, బ్యాగ్‌లు, షూష్ అన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల ప్రమోషన్లు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం నిలిపివేసిందని వెంటనే ఇవ్వాలని జూనియర్ కళాశాలలకు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్షరర్‌లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, నరసింహారావు, నాగంద్రకుమార్, ప్రసాద్, వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రత పరిశుభ్రతపైన చర్యలు చేపట్టండి

**– మండల మీట్‌లో సభ్యులకు సూచన**

**గూడూరు,మే 30,ప్రభాతవార్త :** శుభ్రత పరిశుభ్రతపై మండల కోరం సభ్యులకు,సర్పంచులకు,పాలక వర్గం సభ్యులకు ఎంపిడిఓ కుమారి జయశ్రీ సూచనలు తెలియజేశారు. గురువారం స్థానిక మండల వైకేపి వెలుగు కార్యాలయంలో ఎంపీపీ సునీత అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం ప్రారంభం అవుతున్న సందర్భంగా గ్రామాలల్లో పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం నీరు ఎక్కడపడితే అక్కడ నిల్వ ఉంటే ఆ ప్రాంతంలో పలు అంటు వ్యాధుల ప్రబలుతాయన్నారు. అందుకే ఈ వ్యాధుల రాకుండా ఉండేందుకు మండల స్థాయి అధికారులంతా అప్రత్తమతంగా ఉండి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ గోపాల్‌రావు,ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సనా ఇవోఆర్డీ మధులత,పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు గోపాల్,హౌసింగ్ ఎఇ బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాలనాగిరెడ్డి గెలవాలని వైసిపి కార్యకర్తలు పాదయాత్ర



**పెద్దకడుబూరు,మే 30,ప్రభాతవార్త**

మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి వరుసగా నాలుగోసారి భారీ మెజార్టీతో గెలవాలని వైసిపి కార్యకర్తలు బాపులదొడ్డి నుండి మంత్రాలయం వరకు పాదయాత్ర చేపట్టి రాఘవేంద్ర స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామానికి చెందిన ప్రదీప్‌రెడ్డి యూత్ కమిటీ సభ్యులు శ్రీకృష్ణ,వి నర్సిరెడ్డి,వి మహదేవప్ప తదితరులు 7గంటల నుండి 11గంటల వరకు కోసిగి–మాధవరం మీదుగా మంత్రాలయం వరకు పాదయాత్ర చేపట్టారు.

## ఏపిలో టిడిపి,బిజెపి,జనసేన కూటమి అధికారం చేపట్టబోతుంది

**– టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాధడ కౌశిక్ కుమార్**



**తుగ్గలి,మే 30,ప్రభాతవార్త :** రాష్ట్రంలో టిడిపి,బిజెపి,జనసేన కూటమి అధికారం చేపట్టబోతుందని,ఆదోనిలో కూటమి బిజెపి అభ్యర్థి గెలుపు తథ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాధడ కౌశిక్ కుమార్‌లు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని మంగళవారం హైదరాబాద్ చేరుకుని శంషాబాద్ విమానాశ్రయంలో పలువురు రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాధడ కౌశిక్ కుమార్‌లు మరింతమంది టిడిపి నాయకులతో కలిసి చంద్రబాబుకు ఘనస్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి,బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బాధడ కౌశిక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వీరశైవుల రాజకీయ అభివృద్ధికి వారి ఎదుగుదలకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు. టిడిపి పార్టీ కోసం అహర్నిషలు కష్టపడి పార్టీ గెలుపునకు కృషి చేసిన లింగాతుడైన తనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యుడు బత్తిన వెంకటరాముడు,ఎర్రగుడి వెంకటస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

**– రీసోర్స్ పర్సన్ సరస్వతీ,ఎంఈఓ–2 రామా వెంకటేశ్వర్లు**

**తుగ్గలి,మే 30,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారం రుచికరంగా వంట చేయాలని వంట ఏజెన్సీలను రీసోర్స్ పర్సన్ సరస్వతీ,ఎంఈఓ–2 రామా వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో వంట ఏజెన్సీలకు మధ్యాహ్న భోజనంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం వంట చేయాలని,వంట పాత్రలను పరిశుభ్రమైన నీటితో కడిగి వంటకు సిద్ధం చేయాలన్నారు. ఆరురోజుల పాటు క్రమం తప్పకుండ మెనూ ప్రకారం తాజా ఆకుకూరలు,కూరగాయలతో రుచికరంగా చేయాలని, జూన్ 12వ తేదీ నుండి ప్రతిఒక్క విద్యార్థి పాఠశాలలోనే భోజనం చేయాలన్నారు. వంట చేయుటకు గ్యాస్ మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు నాగేష్, వీరాంజనేయులు,ముక్తార్,ఎంఎస్ఎస్ సుధ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల ఉద్యోగుల హక్కులకై ఉద్యమించాలి

**హొళగుంద,మే 30,ప్రభాతవార్త :**



కార్మికుల ఉద్యోగుల హక్కులకై ఉద్యమించాలని సిఐటియు గౌరవ అధ్యక్షులు వెంకటేష్,మండల కార్యదర్శి నాగరాజు అన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావం సందర్భంగా గురువారం సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30-05-1970లో కలకత్తాలో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడటంలో ఒక చారిత్రక నేపథ్యంలో సిఐటియు ఏర్పడిందన్నారు. ఆ నాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా 1991నుంచి మన దేశంలో సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలను ఎదుర్కొనడంలో జరుగుతున్న పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ,ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు,అంగన్‌వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాలను భారతదేశం అంతట సిఐటియు పనిచేస్తుందని తెలియజేశారు. కావున రాబోయే కాలంలో కార్మికుల హక్కుల కోసం సంఘటిత ఉద్యమాల కోసం సిఐటియు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉలిగయ్య,కళింగ,దస్తగిరి,వెంకటేష్,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులంతా.. రాఘవేంద్రరెడ్డికి పట్టం కట్టబోతున్నారు..!

- **వైసిపి నాయకులవి పగటి కలలు**
- **మరోసారి సిఎంగా చంద్రబాబే**
- **టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి**

**పెద్దకడుబూరు,మే 30,ప్రభాతవార్త**



జూన్ 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాల్లో మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల వాల్మీకి సోదరులంతా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి పట్టం కట్టబోతున్నారని మరోసారి అధికారంలోకి వస్తామని వైసిపి నాయకులు పగటి కలలు కంటున్నారని ఇది జరిగే పని కాదని మరోసారి రాష్ట్రానికి చంద్రబాబు సిఎం అని టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ ఎప్పుడూ జరగలేనంత పోలింగ్ శాతం ఈసారి జరిగిందని ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్లే ప్రజలు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి కసి తీరా ఓటు వేశారని ఈ పోలింగ్ శాతంతోనే ప్రజలందరికి అర్థమైందని తెలుగుదేశం పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని ప్రజలు గ్రహించారన్నారు. వాల్మీకులు వైసిపి నాయకుల ప్రలోభాలకు లొంగకుండ రాఘవేంద్రరెడ్డి వెంటే నడిచారని ఈసారి వైసిపికి ఓటమి తప్పదన్నారు. వైసిపి నాయకులు ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే వైజాగ్‌లో జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం చేసుకుంటూ వైసిపి నేతలు పగటి కలలు కంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మద్యపాన నిషేధానికి కృషి చేస్తామన్నారు.

## పాలిసెట్ అడ్మిషన్ షెడ్యూల్‌లో మార్పులు

**–ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా**

**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న నిర్వహించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఉండేలా పాలిసెట్–2024 అడ్మిషన్ ప్రక్రియలో మార్పులు చేస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనరు చదలవాడ నాగరాణి ప్రవేశాలకు సంబంధించి ఫీజు చెల్లింపు, ధృవపత్రాల వెరిఫికేషన్ తదితర అన్‌లైన్ ప్రక్రియ తేదిలను ఎటువంటి మార్పులేదని జూన్ 2వ తేది వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. జూన్ 3న జరగాల్సిన ధృవపత్రాల వెరిఫికేషన్ 6వ తేదిన నిర్వహిస్తామని ప్రత్యేక క్యాటగిరి అభ్యర్థులకు సైతం ఇదే వర్తిస్తుందని పేర్కొన్నారు. జూన్ 7వ తేది నుంచి 10వ తేది వరకు ఐచ్ఛికాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 11వ తేది ఐచ్ఛికాలకు చివరి తేదిగాను జూన్ 13న సీట్లు కేటాయింపును పూర్తిచేస్తారని వివరించారు. జూన్ 14వ తేది నుంచి 19వ తేది వరకు ప్రవేశాలను విద్యార్థులు రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రవేశాల కౌన్సిలింగ్‌కు విద్యార్థులందరు సిద్దంగా ఉండాలన్నారు. ఈమార్పును విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని ఆమె కోరారు.

## విత్తన,ఎరువుల దుకాణాలలో తనిఖీ



**హొళగుంద,మే 30,ప్రభాతవార్త**

మండలంలోని జూరీ ఫారం హబ్ లిమిటెడ్,మనగ్రోమర్ సెంటర్,శ్రీ గాదిలింగేశ్వర ట్రేడర్స్ తదితర విత్తన,ఎరువు,పురుగు మందుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదల్ ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. విత్తనాల విక్రయాలకు సంబంధించిన బిల్ బుక్,రిజిస్టర్,ప్రొవిజినల్ సర్టిఫికేట్స్ సరిగా మెయిన్‌టేన్ చేయకపోవడం వలన మన గ్రోమోర్ సెంటర్–కోరమాండల్ షాప్ వాళ్లకు సంబంధించిన వివిధ కంపెనీల పత్తి విత్తనాలు మొత్తం రూ.3,83,616లకు సంబంధించి అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా విత్తన దుకాణదారులు పత్తి తదితర విత్తనాలు ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జ్యూరీ ఫారం హబ్ లిమిటెడ్,మనగ్రోమోర్ సెంటర్–కోరమాండల్ దుకాణాల్లో పత్తి విత్తనాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు.

## ప్రిలిమినరీ రిపోర్టు ఉన్నతాధికారులకు అందిచాం..



**దేవనకొండ,మే 30,ప్రభాతవార్త**

బోయ హరిశ్చంద్ర రైతు ఆత్మహత్యపై విచారణ జరిపి ప్రిలిమినరీ రిపోర్టు ఉన్నతాధికారులకు ఇవ్వడం జరిగిందని వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. రైతు ఆత్మహత్య చేసుకున్న హరిశ్చంద్రకు 3.82ఎకరాల పొలం ఉందని గత ఏడాది పత్తి,వేరుశనగ,ఆముదం వర్షాధారిత పంటలు వేసేవారని ఈయనకు ఇద్దరు పిల్లలు ఒక కొడుకు,ఒక కూతురు వున్నారని,ఈయన వ్యవసాయం,కూలీ పనులు చేసుకుంటూ ఉండేవాడు,ఈయన వ్యవసాయం,కుటుంబ అవసరాల నిమిత్తం దాదాపు రూ.8లక్షలు అప్పులు ఉన్నాయని తెలియజేయడం జరిగింది. అలాగే మండలంలో రైతులు ఎవరు కూడా క్షణికావేశంలో రైతు ఆత్మహత్య చేసుకోకూడదని తెలియజేశారు.

## అల్లూరు సర్పంచ్‌కు మాతృ వియోగం



**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అల్లూరు గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య మాతృమూర్తి కురువ సుబ్బమ్మ బుధవారం రాత్రి మృతిచెందారు. ఈ విషయం తెలిసన వెంటనే నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గిత్తా జయసూర్య, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి మృతదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు పాల్గొన్నారు

# కోడుమూరు అసెంబ్లీ గడ్డపై .. ఏ పార్టీ జెండా ... ఎగిరేనో...!

**- 4న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం ..!**

**- అధినేతల కంటే నియోజకవర్గ నేతల మధ్యే సాగిన సమరం..!**









**కోడుమూరు,మే 30, ప్రభాతవార్త ః** ఎంతో ఉత్కంఠ భరితంగా .. రసవత్తరంగా సాగిన ఎన్నికల హోరులో ప్రధానంగా వైకాపా,తెలుగుదేశం పార్టీలు తలపడ్డాయి. ఈ హోరా .. హోరీలో దాదాపు నెల రోజు పాటు ప్రజాక్షేత్రంలో ప్రజల ముంగిటకు ఇరు పార్టీల అభ్యర్థులు నువ్వా .. నేనా ... అనే రీతిలో ఎన్నికలను సవాలుగా తీసుకున్న విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా రాష్ట్ర అసెంబ్లీ స్థానాలు ఏర్పాటు అయిన నాటి నుంచి నాటి ఎన్నికల వరకు కోడుమూరు అసెంబ్లీ స్థానంపై 8 సార్లు కాంగ్రెస్, ఒక సారి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందగా ఒక సారి మాత్రమే టీడీపీ, ఆ తరువాత రెండు సార్లు వైకాపా పార్టీ ఇక్కడ పాగా వేశాయి. ఇలా ప్రతి ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ప్రత్యర్థి పార్టీపై పోరాటాలు చేస్తూనే ఉన్నా .. ఇక్కడ పాగాను వేయలేక పోతుందన్న విషయం ఈ నియోజకవర్గంలోని ప్రజలకంతా తెలిసిన విషయమే..! . ఇలా గత 40 ఏళ్ల నుంచి అలుపెరగ కుండా కోడుమూరు అసెంబ్లీ స్థానంపై గజనీ మహమ్మద్‌లా పోరాటాలు చేస్తున్నా .. తెలుగు దేశం పార్టీ ఈ సారైనా ఇక్కడ పసుపు జెండా ఎగురుతుందా లేదా అనే విషయం ఎన్నికల ఫలితాలపై ఆ పార్టీ అధినేతలకు, నియోజకవర్గ నేతలకు,పార్టీ శ్రేణులకు ఉత్కంఠ భరితంగా మారిందని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా ఇరు పార్టీలకు ఈ ఎన్నికలకు పరువు,ప్రతిష్టల మధ్య పోరు నెలకొందని చెప్పకతప్పదు. రాష్ట్రంలో వైకాపా ఆవిర్భావం తరువాత 2014, 2019లో కోడుమూరు అసెంబ్లీ స్థానంలో రెండు సార్లు వైకాపా అభ్యర్థులు విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇదే స్ఫూర్తితోనే ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించి ముచ్చటగా మూడవ సారి ఇక్కడ వైకాపా జెండాను ఎగురవేసి హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ఎన్నికల పోరును సాగించింది. కాగా ఈ సారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్,బిఎస్పీతో పాటు మరి కొంత మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఈ నియోజకవర్గంలో బరిలో ఎంత మంది ఉన్నా ప్రధానంగా వైకాపా,టీడీపీ మధ్యే పోటీ కీలకమైంది.

**అధినేతలకన్నా .. నియోజకవర్గ నేతలకు సవాలుగా మారిన కోడుమూరు ః** పరువు ప్రతిష్టల మధ్య సాగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానంగా రెండు పార్టీల మధ్యే రాజకీయ సమరం సాగింది. ఈ సమరంలో ఆయా పార్టీలు వైకాపా అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,ప్రత్యర్థి పార్టీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుల కంటే ఈ నియోజకవర్గంకు ఇన్‌చార్జీలుగా వ్యవహరించిన వైకాపా నేత కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నేత ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డిల మధ్య సాగిన ఎన్నికలు సవాలుగా మారాయి. గత ఎన్నికల్లో వైకాపాకు విజయం సాధించి పెట్టేందుకు కృషి చేసిన కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఈ సారి కూడా ఈ స్థానంలో గెలిచి ఇక్కడ హ్యాట్రిక్ సాధించిన జగనన్నకు గిఫ్ట ఇవ్వాలనే లక్ష్యంతో పావులు కదిపారు. ఇదే రీతిలోనే గత 40 ఏళ్ల కలను తాను సాధించి చంద్రన్నకు గిఫ్ట ఇచ్చేందుకు ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు పోటీని ఎదుర్కొనే ప్రత్నాలు చేశారు. ఏది ఎమైనా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో ఏ పార్టీ ఇక్కడ పాగా వేస్తుందనే విషయం జూన్ 4వ తారీఖున జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో తేలనుంది. ఈ టెన్షన్‌కు మరో నాలుగు రోజుల వరకే వేచి ఉండాల్సేందే...

# దేశంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని బైరెడ్డి శబరి వ్రతం

**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:** దేశంలోని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని అనగాష్టమి సందర్భంగా కర్నూలులోని శ్రీసూర్య దేవాలయంలో దత్తాత్రేయ అనగా లక్ష్మివ్రతాన్ని నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీమతి బైరెడ్డి శబరిరెడ్డి నిర్వహించారు. సర్వేజనా సుఖినోభవంతు అనే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రజలు అందరు బాగుండాలని అనగాఅష్టమి రోజున ఎంతో చరిత్ర కలిగిన వ్రతం నిర్వహించినట్లుగా తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రామక్రిష్ణ దంపతులు, శిల్పా జ్యోతిరెడ్డి, చల్లా దామోదర్‌రెడ్డి, తారకేశ్వర్‌రెడ్డి, గంగాధర్, రవి, గురుస్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆరు వాహనాల పై కేసులు నమోదు..!

**- 1.80లక్షల జరిమానా : ఎంవీఐ క్రాంతికుమార్**

బేతంచెర్ల ,మే 30, ప్రభాతవార్త: డోన్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ గురువారం పట్టణంలోని వివిధ కూడళ్ల నందు వాహనాలను తనిఖీ చేసి ఆరు వాహనాల పై కేసు నమోదుచేసి రూ.1,80,450ల జరిమానా విధించినట్లు తెలిపారు. వివరాల మేరకు ఓవర్‌లోడ్‌తో వెలుతున్న వాహనాలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, రోడ్ ట్యాక్స్, ఎఫ్‌సీ లేని వాహనాల పై కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు. వాహన చోదకులు, యజమానులు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.



# ఇంటర్ పరీక్షల్లో 958 మంది గైర్హాజరు

**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్తః** ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ ఎస్ఎస్‌సి గురువయ్యశెట్టి తెలిపారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షల్లో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో 958 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయినట్లు అధికారులు గురువయ్యశెట్టి, సునీతలు తెలిపారు. కర్నూలులో మొదటి సంవత్సరం పరీక్షకు 7659 మంది ధరఖాస్తు చేసుకోగా 7226 మంది హాజరయ్యారు. 433 మంది గైర్హాజరయ్యారు. రెండవ సంవత్సరం పరీక్షల్లో 1936 మంది ధరఖాస్తు చేసుకోగా 1791 మంది హాజరయ్యారు. 145 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో మొదటి సంవత్సరం పరీక్షలకు 4718 మంది ధరఖాస్తు చేసుకోగా 4426 మంది హాజరయ్యారు. 292 మంది గైర్హాజరయ్యారు. రెండవ ఏడాది పరీక్షల్లో 1276 మంది ధరఖాస్తు చేసుకోగా 1188 మంది విద్యార్థులు ఫరీక్షకు హాజరయ్యారు. 88 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు అకస్మికంగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

# ఎస్ఎస్‌సి బోర్డు వింత వైఖరీ..!

**- రీవాల్యువేషన్‌లో 17కు బదులు 75 మార్కులు**

**- విద్యార్థులు అందోళనకు గురయి ఏమైనా చేసుకుంటే ఏవరు బాధ్యులు?**

**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి బోర్డు అనాలోచిత నిర్ణయాలు కొందరికి శాపంగా మారుతున్నాయి. అవకతవకలతో రీ వాల్యువేషన్, రీ వెరిఫికేషన్‌లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. విద్యార్థులు పాస్ అయినప్పటికి ఫెయిల్‌గా చూపించడం, ఎక్కువ మార్కులను తక్కువగా చూపించడం వంటి సంఘటనలు పదవతరగతి పరీక్షల్లో చోటుచేసుకుంటున్నాయి. ఐదు సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించిన ఓ విద్యార్థి ఒక సబ్జెక్టులో ఫెయిల్ అవుతారన్న ప్రశ్న బోర్డు అధికారులకు కనీస అలోచన లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. నంద్యాల, కర్నూలు జిల్లాలోని విద్యార్థులు సైతం రీ వాల్యుయేషన్‌లో గతంలో కంటే అత్యధిక మార్కులు సాధించినట్లుగా ఫలితాలు వెలువడ్డాయి. రీ వాల్యువేషన్‌కు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అధికారుల పొరపాట్లు బయటపడ్డాయి. ఓ విద్యార్థికి ఓ సబ్జెక్టులో 17 మార్కులు వచ్చాయని పేర్కొన్న బోర్డు రీ వాల్యువేషన్ తరువాత ఆ మార్కులను 75గా వచ్చాయంటూ పేర్కొనడం గమనార్హం. పదవతరగతి పరీక్షల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభ కనబరిచి అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించారు. ఓ విద్యార్థికి హిందీ సబ్జెక్టులో రీ వాల్యువేషన్‌కు ధరఖాస్తు చేసుకోగా 75 మార్కులు వచ్చాయని పాస్ అయినట్లు వెల్లడించారు. చదువులో రాణించే విద్యార్థులు ఇలాంటి తప్పుడు ఫలితాలతో అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ఉంటే ఏవరు బాధ్యులని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. 60 శాతం మార్కులకు పైగా అన్ని సబ్జెక్టుల్లో వచ్చివుంటే ఒకటి రెండు సబ్జెక్టులు తక్కువ మార్కులు వచ్చినా ఆ విద్యార్థి ఫలితాలు తాత్కాలికంగా నిలిపి పునఃపరిశీలించాక ఆ విద్యార్థుల ఫలితాలు వెల్లడిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఏ విద్యార్థికి రాకుండా ఎస్ఎస్‌సి బోర్డు చర్యలు తీసుకోవాలని ఆ దిశగా వారు అలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# సమస్యాత్మక గ్రామాల్లో తగిన.. పోలీస్ బందోస్తు ఏర్పాటు చేయండి

**- టిడిపి జిల్లా అధ్యక్షులు టి తిక్కారెడ్డి**




**కర్నూలు హాస్పిటల్, మే 30, ప్రభాతవార్త ః** జూన్ 4 కౌంటింగ్ ప్రక్రియలో ఫలితాలు వెలువడుతున్న నేపధ్యంలో జిల్లా కలెక్టరు జిల్లాలోని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు టి తిక్కారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా తిక్కారెడ్డి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు కలెక్టరుకు ధన్యవాదాలు తెలుపుతూ కలెక్టరును గొడవలు జరిగే అవకాశం ఉన్నటువంటి వాటిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతూ కలెక్టరుకు వినతిపత్రం అందించారు. అనంతరం తిక్కారెడ్డి మాటా ్లడుతూ కర్నూలు పార్లమెంటు పరిధిలోని పత్తికొండ నియోజకవర్గ పరిధిలో 17 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో 26 గ్రామాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 16 గ్రామాలు, మంత్రాలయం నియోజకవర్గంలో 7 గ్రామాలు, ఆలూరు నియోజకవర్గంలో 21 గ్రామాలు, కర్నూలు నియోజకవర ్గంలో 5 ప్రాంతాలు సమస్యాత్మకంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె నాగేంద్ర, లీగల్ ప్రధాన కార్యదర్శి యల్ వి ప్రసాద్‌లు హాజరయ్యారు.

# పౌరసత్వ సవరణ చట్టం అమలును ఏవరు అపలేరు

**- దేశ రక్షణకు ప్రతిష్టకు సి ఏ ఏ అత్యున్నత మార్గం**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు**



**కర్నూలు విద్య, మే 30, ప్రభాతవార్తః** 2019 సంవత్సరంలోనే భారత రాష్ట్రపతి పార్లమెంటులో సి ఏ ఏ అమలుకు అమోదం తెలిపినా అమలుకు నోచుకోకపోవడం కాంగ్రెస్, మిత్రపక్షాలు చేస్తున్న కుట్రేనని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. బుధవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో నగరూరు మాట్లాడుతూ పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలలో మతపరమైన హింసకు గురై 2014 డిసెంబర్ 31 ముందు అయా దేశాల నుంచి హిందువులు, సిక్కులు పార్సీలు క్రైస్తవులు, బౌద్దులకు భారత పౌరసత్వ సవరణ చట్టం అమలు కొరకు భారత ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న కృషిని కాంగ్రెస్ మిత్ర పక్షాలు అడ్డుపడుతూ వివాదాలకు ఘర్షణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సిఏఏ అమలు ఏ వ్యక్తికో, ఏ మతానికో ప్రాంతానికో కాదని దేవ సమగ్రతకు భవిష్యత్తుకు పునాది అని భారత పౌరసత్వ సవరణ చట్టం అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఒబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్‌లు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులు వాడడం ఆరోగ్యానికి హానికరం




**కర్నూలు హాస్పిటల్, మే 30, ప్రభాతవార్తః** పొగాకు ఉత్పత్తులను వాడడం ఆరోగ్యానికి హానికరమని అడిషనల్ డైరెక్టరు అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.చిట్టి నరసమ్మ అనా న్నరు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత ్సవాన్ని పురస్కరించుకొని గురువారం కర్నూలు మెడికల్ కళాశాల కమ్యూనిటి మెడిషన్ డిపార్టుమెంట్ ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో కర్నూలు మెడికల్ కళాశాల గేట్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కమ్యూనిటి మెడిసిన్‌లో పోస్టింగ్‌లో ఉన్న ఇంటర్న్ విద్యార్థులు కళాశాల గేట్ వద్ద డమ్మీ సిగరెట్లు తయారుచేసి పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను స్లోగాన్స్‌లో చెబుతూ వాటిని కాల్చివేయడం జరిగింది. అనంతరం ఫ్లాష్‌మాబు మరియు ఇంటర్న్ విద్యార్థులతో ప్రపంచ ఆరోగ్యసంస్థ 2024 సం.కు గాను ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం ఉద్దేశమైన పిల్లలను పొగాకు పరిశ్రమల జోక్యం నుండి కాపాడడం అన్న సందేశాన్ని నాటిక రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో కమ్యూనిటి మెడిసిన్ డిపార్టుమెంట్ ఇంచార్జీ హెచ్ఓడి అండ్ ప్రొఫెసర్ డా.సింధియా సుభప్రద మాట్లాడుతూ వైద్య విద్యార్థులు రాబోయే కాలంలో సమాజానికి ఆరోగ్యాన్ని అందించేవారని వారు పొగాకు ఉత్పత్తుల విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి చెడు అలవాట్లకు లోనుకాకూడదన్నారు. ఈకార్యక్మంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సాయి సుధీర్, కమ్యూనిటి మెడిసిన్ డిపార్టుమెంట్ ఇంచార్జీ హెచ్ఓడి డా.సింధియ సుభప్రద, అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్షరర్‌లు, పర్ల ఆర్‌హెచ్‌సి సిబ్బంది, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఖరీఫ్ సీజన్ కోసం సిద్ధం చేయండి

**- సచివాలయాల మౌలిక వసతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం**

**- ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి**

**బేతంచెర్ల ,మే 30, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వర్షాలు మొదలయ్యాయని రైతులను ఖరీఫ్ సీజన్ సాగుచేసుకునేందుకు సిద్ధం చేయాలని అలాగే సచివాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా వివిధ శాఖలు చేపట్టిన పనుల వివరాలను ఆయా శాఖల అధికారులు సమావేశంలో చదివి వినిపించారు. పలువురు సర్పంచ్‌లు సచివాలయాల్లో విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాలు లేవని ప్రతిది గ్రామ పంచాయితీలపైనే భారం వేస్తే తాము భరించలేమని ఎంపిపి, జెడ్పీటీసీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ దీని పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ప్రతి సచివాలయానికి మౌలిక వసతులకు కావాల్సిన నిధులను మంజూరు చేసేలా చూస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఆర్థికపరమైన అంశాల పై నిర్ణయం తీసుకునేందుకు అవకాశంలేదని రైతులకు మాత్రం ఖరీఫ్ సీజన్‌కు కావాల్సిన విత్తనాలు, ఇతర సామాగ్రి రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్న విషయాన్ని రైతులకు తెలియజేయాలని ఆయన కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ శివలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపిడివో రవిప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో.. యువకుడు మృతి



**సిబెళగల్ ,మే 30, ప్రభాతవార్త:** మండలంలోని కంబదహాల్ గ్రామానికి చెందిన బోయ వీరసోముడు పెద్ద కుమారుడు బోయ రవీంద్ర(19) ట్రాక్టర్ ద్వారా పొలానికి ఎరువు వేసే క్రమంలో తన చేతిలో ఉన్న గడ్డపారా విద్యుత్ తీగలను తాకి షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిసింది.

# హనుమాన్ జయంతిని విజయవంతం చేయండి

**వెల్దుర్తి,మే30,ప్రభాతవార్త** స్థానిక జాతీయ రహదారి ప్రక్క హనుమాన్ జంక్షన్‌లో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద గల ఆలయంలో జూన్ 1న శనివారం నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కె.రామాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఉదయం 11గంటలకు శ్రీ వెంకటే అన్నమాచార్య సేవా ట్రస్ట్,శ్రీ రంగధామం,శ్రీ భగవతి కోలాట భజనమండలి,శ్రీలలితాపీఠం,ఇంకా పలు ధార్మికసంఘాల ఆధ్వర్యంలో 27సార్లు హనుమాన్ చాలీసా పారాయణం భజన,మంగళహారతి ఉంటుందన్నారు.మధ్యాహ్నం 1గంటకు మహా అన్నప్రసాదం వితరణ జరుగుతుందన్నారు.ఈ హనుమాన్ జయంతి వేడుకలకు అందరు హాజరై స్వామి వారి కృపకు పాత్రులవా ్వలని ఆయన కోరారు.



# వాలంటరీలు రాజీనామా..మున్సిపాల్టికు రూ..70లక్షల ఆదాయమటా..!?

**నంద్యాల, మే 30,ప్రభాతవార్తప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల దృశ్యము రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం నియమించుకున్న వాలంటరీలు రాజీనాయా చేశారు అందులో బాగంగా నంద్యాల మున్సిపాల్టిలో కూడా వాలంటరీలు రాజీనామా చేసి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి శిల్పారవిచంద్రకిశోరనురెడ్డికి మద్దత్తుగా ఇంటింటి ప్రచారము చేశారు అయితే వీరు రాజీనామా చేయడము మున్సిపాల్టికి దాదాపు రూ 70లక్షల అదాయము వచ్చిటన్లు సమాచారము. మున్సిపాల్టి పరిదిలో 1024మంది వాలంటరీలో 650మంది వాలంటరీలకు అమోదము తెలిపారు. కౌంటింగు ముగిశాక వాలంటరీల పరిస్థితి ఎంటి అనేది ప్రస్తుతము చర్చగా మారింది. రాష్ట్రంలో తిరగటి వైసిపి ప్రభుత్వం వస్తే పర్వాలేదు. కాని ప్రభుత్వం మారితే వాలంటరీలకు అవకావము ఉంటుందా? రెండు నెలల జీతాలు వాలెంటరీలకు వస్తాయా? ముఖ్యంగా నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లో 1024మంది వాలంటరీలు పని పని చేపేవారు. ఎన్నికల్లో వాలంటరీలను అదికార పార్టి నాయకులు ఉపయోగించుకుంటారని ప్రతిపక్ష నాయకులు అరోపించడముతో ప్రభుత్వం వాలంటరీ సేవలు ఉపయోగించుకుంటే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరికలు జారీ చేసిన విషయం అందరికి తెలిసిందే.ఇలాంటి తరుణంలో నంద్యాలో 650 మంది వాలంటరీలు ఏప్రిల్, మే నెలల్లో తమ రాజీనామాలు మున్సిపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డిఅమెదించారు.దీనితో రెండు నెలలుగా వాలంటరీల జీతాలు దాదాపు రూ 70లక్షలు మున్సిపాల్టికి అదాయం వచ్చింది.వాలంటర్లు ఎవరిచకోసం రాజీనామాలు చేశారో వారు రెండు నెలల జీతాలు ఇస్తారో లేదో మరొక వైపు జూన్ 4న కౌంటింగు ముగిశాక రాజీనామా చేసిన వారికి అవకాశము వుంటుందో లేదో అన్న సందేహము వారిని పట్టి పీడిస్తోంది.ప్రభుత్వం మారితే రాజీనామాలు చేసిన వాలెంటరీలను వారిని తీసుకుంటారో అపదో అనేది వారి మదిలో మెదలుతోంది.ఏ ప్రభుత్వాలు వచ్చినావారిక అనుకూలమైన వాఈరినే నియమించుకుంటారని తెలుస్తోంది.తెలుగు దేశం అదికారములోకి వస్తే అ పార్టి అదినేత మా పార్టిఅదికారములోకి వస్తే వాలంటరీలకు ఒక్కొక్కరికి రూ 10000వేలు జీతాలు ఇస్తామిన ప్రకటించిన విషయంవిదితమే.రాష్ట్రంలో టిడిపి గాలి వుందని వార్తలు వినిస్తోన్నాయి.దీనితో వాలంటరీలుగా పని చేయాలనుకున్న వారు అప్పుడే తెలిసిన వబారి వద్ద ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారము.మరోక వైపు అదికార పార్టిలో సైతము పాతవారినీ తీసుకుంటూరా?;కొతంత వారిని తీసుకుంటారో తెలియాల్సింది.చూద్దాం దానికి ఇక మిగిలింది నాల్గురోజులు మాత్రమే ? తెలుగు దేశమా;? వైసిపి పార్టినా అదికారము చేపట్టేది అనేది తెలిన తర్వాత వీరిభవిత్తు తెలుతుంది?

